www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 9 జూన్ 2023



గురువారం జరిగిన ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకున్న మహిళ

'రా'మాపురం రహదారిలో.. మృత్యు 'కేకలు'

వేగంగా టిప్పర్లు, లారీలు జంక్షన్‌లో రోజుకో ప్రమాదం

విద్యుత్ వెలుగులు లేక వెలవెల బోతున్న పోల్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి రామాపురం రహదారి మృత్యుకూపంగా మారింది. టిప్పర్లు, లారీలు నిమిషానికి ఒకటి అతివేగంగా రాకపోకలు సాగించడంతో రోజుకో ప్రమాదం జరుగుతోంది. తాజాగా గురువారం సాయంత్రం ఐదు గంటలకు తిరుపతిలో బజారుకు వెళ్లేందుకు ఓ మహిళ వేదాంతపురం నుంచి తిరుపతికి వస్తుండగా టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో ఆ మహిళ రెండు కాళ్లు విరిగిపోయాయి. దీంతో ఆమె జీవితకాలం అంగవైకల్యంగా మిగిలిపోయింది.

తిరుపతి రామాపురం రోడ్డలటే జనాలందరికీ హడల్. పచ్చికాపల్లం నుంచి తిరుపతికి ఇళ్లు, రోడ్ల నిర్మాణం కోసం కంకర, గ్రావెల్, గులక, ఇసుక పెద్దఎత్తున టిప్పర్లు, ట్రాక్టర్లలో వస్తుంటుంది. దీంతో పాటు తిరుపతి నుంచి వ్యర్థాలను సైతం కార్పొరేషన్ వారు లారీల్లో రామాపురం డంపింగ్ యార్డుకు తరలిస్తూ ఉంటారు. నిమిషానికి ఒక లారీ, టిప్పర్ అతి వేగంగా వెళ్లడం ద్వారా ద్విచక్రవాహనదారులు, పాదచారులు ఇబ్బందిపడుతున్నారు. అగ్రహారం జంక్షన్ నుంచి దాటేవరకూ అతివేగంగా టిప్పర్లు వెళుతుంటాయి. ఆర్నెళ్ల కాలంలో ఒక్క తిరుచానూరు పోలీసు స్టేషన్‌లోనే రోడ్డు ప్రమాదాలు 127 మంది గాయపడ్డారు. 12 మంది దుర్మరణం పాలైనట్లు లెక్కలు చెబుతున్నాయి. రామచంద్రాపురం పోలీసు స్టేషన్‌లోనూ ఇలాంటి ప్రమాదాల కేసులే ఎక్కువ. వేగాన్ని నిరోధించాల్సిన రవాణ శాఖాధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి టిప్పర్ల అతివేగానికి కళ్లెం వేయలేకపోతున్నారు. ఒక్క టిప్పర్‌పర్మిషన్ తీసుకుని పది టిప్పర్లపైనే నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. దీంతో పాటు అర్ధరాత్రుల్లో అక్రమ రవాణా సైతం జరుగుతోంది.

అగ్రహారం సర్కిల్లో జంక్షన్‌లో రోజుకు ఐదు నుంచి ఆరు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. మూడు నెలల కాలం పరిశీలిస్తే 18 మంది మృత్యువాత పడ్డారు. 28 మంది క్షతగాత్రులయ్యారు. గతంలో నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో ఆ జంక్షన్ వద్ద రాత్రిపూట వాహనాల వెలుతురు కోసం 200 అడుగుల పోల్స్ నిర్మించి ఫోకస్ లైట్లు పెట్టారు. నేషనల్ హైవే అథారిటీ ట్రాన్స్‌కోకు విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంది. అయితే గత ఆర్నెళ్లుగా చెల్లించకపోవడంతో మూడు నెలల పాటు తిరుచానూరు పోలీసులే నెలకు 55వేల చొప్పున బిల్లు కట్టారు. మూడు నెలలపాటు లక్షా 75వేలు కట్టారు. ఇది పోలీసులకు భారంగా మారడం, నేషనల్ హైవే అథారిటీ పట్టించుకోకపోవడంతో ఆర్నెళుగా ఆ జంక్షన్ చీకటిమయంగా మారింది. ద్విచక్రవాహనదారులు రోడ్డు దాటాలంటే ఎదురుగా వచ్చే వాహనాల ఫోకస్ వల్ల ఇబ్బందిపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. నెల్లూరుకు చెందిన తండ్రి, కొడుకు, కూతురు స్కూటీలో నెలరోజుల క్రితం పెళ్లికి వస్తుండగా కర్నాటకకు చెందిన టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ముగ్గురూ అక్కడికక్కడే మృతిచెందారు. ఇలాంటి కేసులే మరెన్నో. ఇప్పటికైనా పోలీసు, రవాణాశాఖ, నైషనల్ హైవే అథారిటీ సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత వారిపై ఉందని స్థానికులు కోరుతున్నారు. గతంలోనూ అనేకమార్లు ఈ రహదారిలో స్థానికులు ఆందోళన చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

స్విమ్స్‌లో అత్యంత క్లిష్టమైన ఆపరేషన్

క్యాన్సర్ సోకిన దవడకు కాలి ఎముకతో ప్లాస్టిక్ సర్జరీ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

క్యాన్సర్ సోకిన వ్యక్తి దవడకు ప్లాస్టిక్ సర్జరీ ద్వారా కాలి ఎముకతో దవడ ఏర్పాటు చేసే అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌ను స్విమ్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సదుం మండలానికి చెందిన యు.చైతన్య(13) బాలుడికి దవడ ఎముకకు క్యాన్సర్ సోకి స్విమ్స్ సర్జికల్ ఆంకాలజీ విభాగంలో సర్జరీ కోసం అడ్మిట్ అయ్యాడు. సర్జికల్ ఆంకాలజీ విభాగం వైద్యులు డాక్టరు నరేంద్ర, డాక్టరు నగేష్ ఆద్వర్యంలో రోగికి క్యాన్సర్ సోకిన దవడ ఎముక భాగం తొలగించారు. అనంతరం ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు డాక్టరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డాక్టరు నాగతేజ, అనస్థీషియా ఆక్టరు ఆలోక్ సమంత్‌రాయ్ సంయుక్తంగా ఎడమ కాలి ఎముకను తీసి దవడ బాగంలో ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ సర్జరీ (మైక్రో సర్జరీ) ద్వారా నిర్వహించారు. స్విమ్స్ వైద్యుల బృందం అత్యంత క్లిష్టమైన ఈ సర్జరీని 8 గంటల పాటు కష్టించి విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నాడని మెడికల్ సూపరింటెండంట్ డాక్టరు రామ్ ప్రకటించారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టరు డాక్టరు బి.వెంగమ్మ క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందించారు. బాధితుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు ఈ సర్జరీ పూర్తిగా డాక్టరు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా నిర్వహంచారన్నారు. తాము ఎలాంటి డబ్బులూ చెల్లంచలేదని, ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన వైద్యులకు, స్విమ్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

'సోచ్' స్టోర్లు...ఆన్‌లైన్ ఆఫర్లు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

దేశంలో అతిపెద్ద అకేషన్, ఈవెనింగ్ వేర్ బ్రాండ్ సోచ్ అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న రెడ్ డాట్ సేల్ ప్రారంభించిందని, జూన్ 08 నుంచి సోచ్ స్టోర్ల వద్ద, ఆన్‌లైన్‌లో ఈ అమ్మకాలు ప్రారంభం అయ్యాయని ఆ సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సేల్‌లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50శాతం వరకూ రాయితీతో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు, టునిక్స్, డ్రెస్ మెటీరియల్స్‌పై పొందవచ్చని పేర్కొన్నారు. వేసవి సీజన్లో సోచ్ తేలికపాట, శ్వాసించతగిన వస్త్రాలపై కూడా సోచ్ రెడ్ డాట్ సేల్ ఇప్పుడు ప్రత్యేకమైన రాయితీలను అందిస్తుంది. కాటన్ నుంచి కాటన్ సిల్క్, సీల్ బ్లెండ్, జార్జెట్స్ విస్తతశ్రేణి ఉత్పత్తులపై ప్రత్యేకమైన రాయితీలను అందించడంతో పాటుగా ఈ వేసవిని మరింత అందంగా, ప్రత్యేకంగా మలుచుకునేందుకు అనువుగా అద్భుతమైన డీల్స్‌నూ అందిస్తుందని వెల్లడించారు. సోచ్ రెడ్ డాట్ సేల్‌లో వస్త్రాలు 798 రూపాయల నుంచి లభ్యమవుతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'అమూల్' చేతుల్లోకి 'విజయ'

- **అప్పనంగా 99 ఏళ్లు లీజుకు**
- **చేతులు దులుపుకున్న జగన్ సర్కార్**

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'మేం అధికారంలోకి రాగానే చిత్తూరు, రేణిగుంట సుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తాం.. విజయ సహకార డెయిరీని విజయం వైపు నడిపిస్తాం' అని ప్రగల్బాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి, తీరా అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు 'అమూల్' చేతిలో 'విజయ'ను పెట్టేసి చేతులు దులుపుకున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 99 ఏళ్లు లీజుకు ఇచ్చేస్తూ బుధవారం జరిగిన క్యాబినెట్‌లో ఆమోదముద్ర వేశారు. లీజు ప్రాతిపదికన ఏడాదికి ప్రభుత్వానికి ఎంత చెల్లిస్తారన్నది గోప్యంగానే ఉంది.

గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ కంపెనీ దేశవ్యాప్తంగా కోరలు చాస్తోంది. అయితే 'అమూల్ వస్తే తమిళనాడు డెయిరీలు మూతబడే అవకాశం ఉందని, నష్టాల్లో కూరుకుపోతాయి' అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తిప్పి కొట్టారు.. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం అందరికంటే ముందుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే 'అమూల్'కు స్వాగతం పలికేశారు. చిత్తూరు, మదనపల్లిల్లో సహకార పాల డెయిరీలను పున్నప్రారంభిస్తారన్న ఆశతో ఉన్న పాడిరైతులకు, కార్మికుల కళ్లల్లో కారం కొట్టారు. వాటి ఆస్తులన్నీ 'అమూల్'కు అప్పగించేశారు. చిత్తూరులో 28 ఎకరాల స్థలాన్ని అప్పనంగా అమూల్ చేతిలో పెట్టారు. క్యాబినెట్‌లో తీర్మానించకముందే చిత్తూరు జిల్లా సహకార కేంద్రం కార్యదర్శి వనజ నేతృత్వంలో యుద్ధప్రాతిపదికన జేసీబీలతో శుభ్రం చేశారు. క్యాబినెట్ ఆమోదం పొందిందని తెలియగానే అమూల్ డెయిరీకి అధికారికంగా అప్పగించనున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పాడి పరిశ్రమను నమ్ముకుని 32 ప్రైవేట్ డెయిరీలు ఉన్నాయి. వందలాదిమంది ఈ డెయిరీల్లో ఉపాధి పొంది ఉన్నారు. అదే అమూల్ పూర్తిస్థాయిలో పాలసేకరణ ప్రారంభిస్తే చిన్న చిన్న డెయిరీలన్నీ నష్టాల బాట పట్టే అవకాశం ఉందన్న దిగులు చిన్న, మధ్యతరగతి డెయిరీల యాజమాన్యంలో ఉంది.

ముగిసిన విజయ డెయిరీ కథ

1945లో చిత్తూరు - వేలూరు జాతీయ రహదారిలో 28 ఎకరాల్లో పాడి రైతుల సహకారంతో మూడువేల లీటర్ల పాల సేకరణతో చిత్తూరు విజయ సహకార డెయిరీ ప్రారంభమయ్యింది. అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లాలోని పాడి రైతులకు అండగా నిలుస్తూ 1980-90 మధ్య మూడు లక్షల లీటర్ల పాలను సేకరించి దేశంలో అతి పెద్ద రెండో సహకార డెయిరీగా అభివృద్ధి చెందింది. నెయ్యి అమ్మకం ద్వారానే టిటిడి నుంచి కోటి రూపాయల పైగా అమ్మకం జరిగేది. కోట్లాది రూపాయల టర్నోవర్‌తో లాభాల బాయటలో పయనిస్తున్న విజయ సహకార డెయిరీ పాడి రైతులకు ఎంతో అండగా ఉండేది. దాదాపు 400 మంది కార్మికులు డెయిరీలో వివిధ కేటగిరీల్లో పనిచేసేవారు. 2002, ఆగస్టులో విజయ డెయిరీ మూతబడింది. బుధవారం జరిగిన క్యాబినెట్‌లో అమూల్‌కు అప్పగించడంతో విజయ డెయిరీ కథ ముగిసిపోయినట్లే.

జాబ్ ఆఫర్లను నమ్మొద్దు

తిరుపతి సైబర్ సెల్ సీఐ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మీ ప్రమేయం లేకుండా వచ్చే జాబ్ ఆఫర్స్‌ను ఎవ్వరూ నమ్మవద్దని తిరుపతి సైబర్ సెల్ సిఐ రామచంద్రారెడ్డి తెలిపారు. తిరుపతిలోని భారతీయ విద్యా భవన్ పాఠశాల ఇండోర్ ఆడిటోరియంలో గురువారం ఉపాధ్యాయులతో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సును సైబర్ సెల్ సీఐ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఉత్తమమైన ఉపాధ్యాయుల ద్వారా మెరుగైన రేపటి యువతరం తయారై సమున్నతమైన సమాజం ఏర్పడగలదన్నారు. ఉపాధ్యాయుల కోసం ఈ సైబర్ సెల్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశామని, మీ ద్వారా సమన్నతమైన రేపటి యువతరాన్ని తయారు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. బ్యాక్ డోర్ జాబ్స్ అని మీ ప్రమేయం లేకుండా మీకు ఎవరైనా ఈ-మెయిల్స్ పంపిస్తే, వాటిని నమ్మి రిప్లై ఇవ్వకూడదన్నారు. మీకు ఏమైనా ఈ-మెయిల్స్ అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని వివరించారు. విద్యార్థులు పాఠశాలలో గాని, ఇంట్లోగాని మొబైల్ ఫోన్స్ వాడకుండా విద్యార్థులను చైతన్య పరచాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులతో పాటు, మీ అందరిపై ఉందని గుర్తు చేశారు. పిల్లలు వారికి తెలియకుండా మొబైల్ స్క్రీన్‌పై వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత వివరాలు తరస్కరించబడే ప్రమాదం పొంచి ఉన్నదని, పిల్లలకు మొబైల్స్ ఇవ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మే నెల 6వ తేది నుంచి జూన్ 7వ తేది వరకు తిరుపతి జిల్లాలో వివిధ ప్రాంతాలలో క్రీడాకారులకు జరిగిన వేసవి ఉచిత శిక్షణా శిబిరాలు గురువారంతో ముగిశాయి. ముగింపురోజు స్థానిక తిరుపతి ఎన్జీవో హోమ్‌లో కరాటే మాస్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ సయ్యద్, తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్, కోశాధికారి జేవిసి హెచ్ సాయి సందర్శించి, కరాటే క్రీడాకారులు అందరికీ సర్టిఫికెట్లని అందజేశారు. ఇటువంటి శిబిరాల వల్ల ఎటువంటి ఒత్తిళ్లకు లోను కారని. క్రీడాకారులు మిగతా విద్యార్థిని విద్యార్థుల కన్నా మెరుగ్గా ఉంటారని, కేవలం ఇంట్లో కూర్చుని సెల్‌ఫోన్లతో ఆడుకునే వారిలో ఎక్కువ రుగ్మతలు ఉండడం గమనించాలని కోరారు. అనంతరం క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ జి.అనిల్ కుమార్, టి.ప్రసాద్, కే.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపల్లి ఇళ్లస్థలాల పోరాటం సక్సెస్

ఖాళీ స్థలాల్లో ముళ్లచెట్ల తొలగింపు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శెట్టిపల్లి ఇళ్ల స్థలాల యాజమాన్యాల సమస్య వారి పోరాట ఫలితంగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. జెసిబి సహాయంతో పనులు మొదలుపెట్టారు. శెట్టిపల్లి పంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం కావడంతో ఈ ప్రాంతాన్ని అభివద్ధి చేయడానికి చర్యలు చేపట్టారు. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో శెట్టిపల్లి అభివద్ధికి రెండు కోట్ల రూపాయలు బడ్జెట్లో నిధులు కేటాయించారు. ముందుగా పిచ్చి మొక్కలు తొలగించిన తర్వాతే సిమెంట్ రోడ్లు ,కాలువలు ,తాగునీటి పైప్లైన్ వేయనున్నారు. 75 సంవత్సరాలుగా అన్‌సెట్టిల్డ్ గ్రామంగా ఉన్నటువంటి శెట్టిపల్లి సమస్య పరిష్కారంలో భాగంగా గురువారం

జంగిల్ క్లియరెన్స్ పనులను డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ప్రారంభించారు. జంగిల్ క్లియరెన్స్ అనంతరం రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ఒప్పందం ప్రకారం స్థలాలను కేటాయించడానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ రామకష్ణ, బత్తెనబాబు, సిద్దు, చెంచయ్య, సురేష్, మునిసిపల్ కార్పొరేషన్ డీఈ దేవిక, సెక్రటరీ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గ నిర్ణయాన్ని టీటీడీకీ వర్తింపజేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం మేరకు టీటీడీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, సొసైటీలలో పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కటాఫ్ ఇయర్ తేదీని మార్చాలని 2014 సంవత్సరం ప్రాతిపదిక కాకుండా డిసెంబర్, 2022వ సంవత్సరంను ప్రాతిపదికగా తీసుకొని ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు టీటీడీ లాంటి సెమీ ప్రభుత్వ సంస్థలలో వందల నుంచి వేలాది మంది కార్మికులు ఉన్నారని, స్విమ్స్ ఆసుపత్రిలో 800 నుంచి 2000 మంది వరకు కార్మికులు ఉన్నారని, ఇతర ప్రభుత్వ విభాగాలు, స్థానిక సంస్థలు ఇతర రంగాలన్నింటిలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు ఉన్న నేపథ్యంలో కేవలం పదివేల మందికి వర్తించే నిర్ణయం కాకుండా, అన్ని విభాగాల్లో 2022 వ సంవత్సరం డిసెంబర్ నాటికి ఐదు సంవత్సరాల సర్వీస్ ని పూర్తి చేసుకున్న కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అర్జున్‌దాస్ మఠాధిపతిగా అనర్హుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుమల శ్రీవారి పాదాల చెంత ఎంతో విశిష్టతగా పేరుగాంచిన హధీరాంజీ మఠానికి అర్జున్ దాస్ మఠాధిపతిగా అనర్హుడని ధార్మిక పరిషత్ తేల్చేసింది. అర్జున్ దాస్ మఠాధిపతిగా ఉంటూ మఠానికి చెందిన భూములను, ఆస్థులను దుర్వినియోగం చేశారని, సన్యాసిగా ఉండాల్సిన అర్జున్ దాస్ వివాహం చేసుకున్నారని నిరూపితమైందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం జరిగిన ధార్మిక పరిషత్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గతంలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న మఠం ఆస్థులను అక్రమంగా అమ్ముకుంటున్నారని దాదాపుగా 10 ఏళ్ళ కాలం పాటు కోర్టులు చుట్టూ తిరిగిన అర్జున్ దాస్ కోర్టు ఆదేశాలతో హధీరాంజీ మఠానికి కస్టోడియన్‌గా మఠానికి సంబంధించిన లావాదేవిలకు అధికారాన్ని సంపాందించాడు. ఆనాటి నుండి తను ఆడిందే ఆటగా మఠం వ్యవహారాల్లో తన బంధువర్గాన్ని సైతం దింపి అజమాయిషిని కొనసాగించాడు. ఆ మధ్య కాలంలో అర్జున్ దాస్‌పై లైగింక ఆరోపణలు రావడంతో మఠాధాపతిగా అర్జున్ దాస్‌ను తప్పించాలనే డిమాండ్లు రావడంతో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అర్జున్ దాస్ తనను మఠాధిపతిగా తప్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, కేవలం ధార్మిక పరిషత్ మాత్రమే మఠాధిపతులపై చర్యలు తీసుకునే హక్కులు కలిగిఉన్నాయని కోర్టుకు తెలిపారు. కోర్టు ధార్మిక పరిషత్‌లో చర్చించి, విచారణ చేసి నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో మంత్రి కొట్టు సత్యనారాయణ అర్జున్ దాస్‌ను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని ధార్మిక సమావేశంలో నిర్ణయించి, మఠాధిపతి స్థానంలో ఇన్‌ఛార్జ్‌ను నియమించనున్నారు. దీనిపై తిరుపతి జిల్లా దేవాదాయశాఖ అధికారి రామక్రిష్ణారెడ్డిని సంప్రదించగా అర్జున్ దాస్‌ను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం వాస్తవమేనని, తదుపరి ఎవరిని ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తారో కమీషనర్ నిర్ణయిస్తారన్నారు.

ఏసీ కోచ్‌ల వైపే కేంద్రం మొగ్గు

ఆదాయమే పరమావధిగా రైల్వేశాఖ

భారీగా తగ్గించిన 'స్లీపర్' కోచ్‌లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆదాయమే పరమావధిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయి. సామాన్యులకు ప్రయాణ సౌకర్యం కల్పించే జనరల్ బోగీలు ఎపుడో కుంచించుకుపోయాయి.. ప్రస్తుతం మధ్యతరగతి ఉపయోగించుకుంటున్న 'స్లీపర్' బోగీలనూ పడుకోబెట్టేస్తున్నారు. ఏసీ కోచ్‌ల సంఖ్యను పెంచుతూ 'స్లీపర్' బోగీల సంఖ్యను తగ్గించేస్తున్నారు. కరోనా తరువాత పెద్ద సంఖ్యలో జనరల్, స్లీపర్ కోచ్‌లు తగ్గిపోవడం గమనార్హం. స్లీపర్ కోచ్‌లు తగ్గిస్తూ ఏసీ కోచ్‌లు పెంచడం వల్ల దాదాపు మూడింతల ఆదాయం రైల్వేకు వస్తోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో మధ్యతరగతి ప్రజలు 'ఏసీ' కోచ్‌లు భారమే అయినా భరిస్తూ వస్తున్నారు.

ప్రముఖ యాత్రాస్థలమైన తిరుపతి నుంచి రోజుకు 21 ఎక్స్‌ప్రెస్‌లు, దేశ నలుమూలల నుంచి మరో 80 రైళ్లు డైలీ, నాన్ డైలీ, ప్యాసింజర్లు వచ్చి వెళుతుంటాయి. తిరుపతి రైల్వేస్టేషన్ రోజువారీ ఆదాయం 30-35 లక్షల ఆదాయం వస్తుంది. వేసవిలో అదనంగా ఆదాయం ఉంటుంది. కరోనా కాలంలో రైల్వేశాఖ నెలరోజుల పాటు పూర్తిగా 'లాక్‌డౌన్'లో ఉండిపోయింది. ఆ తరువాత కేంద్రం తాను అనుకున్న సంస్కరణలన్నీ కరోనా మాటున అమలు చేసేసింది. 26 ప్యాసింజర్ రైళ్లు ఉంటే నాలుగు మాత్రమే మిగిలాయి. 22 ట్రైన్లను స్పెషల్‌ట్రైన్లుగా మార్చి ఆదాయం వచ్చే మార్గాల్లో తిప్పుతోంది. పేదవాన్ని ప్యాసింజర్ రైలుకు దూరం చేసింది. ప్రస్తుతం మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే 'స్లీపర్' తగ్గించి 'థర్డ్ ఏసీ' బోగీలను పెంచి వేసవిలో అలవాటు చేస్తోంది. ఒక్కో ట్రైన్‌లో దాదాపు 350-425 మంది ప్రయాణికులను ఏసీ కోచ్‌ల వైపు క్రమేపీ మళ్లించి చాపకింద నీరులా ఆదాయాన్ని పెంచుకోవడం గమనార్హం.

అన్ని రైళ్లల్లో స్లీపర్ బోగీలు తగ్గించి ఏసీ బోగీలు పెంచాలనే లక్ష్యాన్ని రైల్వే నిర్దేశించుకుంది. ఏదో ఉంచామంటే ఉంచాం అనే రీతిలో మొక్కుబడిగా ఒకటి లేదంటే రెండు బోగీలనే రైలుకు ఉంచుతోంది. దీనివల్ల దూర ప్రాంతాలకు ప్రయాణించేవారు ఎంతో కష్టనష్టాలకు గురవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే అనేక రైళ్లను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడవుతుంది. పై నుంచి వచ్చిన ఆదేశాలను అమలు చేయడమే కానీ తమదగ్గర ఏమీలేదని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. రైళ్లల్లో గతంలో ఉన్న స్లీపర్ బోగీలను తగ్గించి వాటిస్థానంలో ఏసీ బోగీలను క్రమంగా పెంచుతున్నారు. దీనివల్ల స్లీపర్‌లో బెర్త్ దొరకడం గగనంగా మారింది. చివరకు ఇవి కూడా ప్రయాణికుల రద్దీతో జనరల్ బోగీల్లా మారాయి.

అధిక మొత్తం వెచ్చించలేక

భువనేశ్వర్-బెంగళూరు మధ్య ప్రయాణించే ప్రశాంతి ఎక్స్ ప్రెస్, హౌరా-చెన్నై మెయిల్, ధనబాద్-అలప్పూజ, గోదావరి ఎక్స్ ప్రెస్, విశాఖ-తిరుపతి తిరుమల ఎక్స్ ప్రెస్, షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్ ప్రెస్, భువనేశ్వర్-సికింద్రాబాద్ విశాఖ ఎక్స్ ప్రెస్ రైళ్లల్లో ఒక్కో రైలులో 5 బోగీల చొప్పున స్లీపర్ ను తొలగించుకుంటూ వచ్చి వాటి స్థానంలో థర్డ్ ఏసీ బోగీలను పెంచుకుంటూ వచ్చారు. ఏసీ బోగీ బుక్ చేసుకోవాలంటే అధిక మొత్తాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో థర్డ్ ఏసీ రూ.1075, సెకండ్ ఏసీ రూ. 1530, ఫస్టు ఏసీ రూ.2,570 గా ఉంది. స్లీపర్ అయితే రూ. 390గా ఉంది.

తిరుపతి నుంచి బయల్దేరి వెళ్లే రైళ్లు

రైలు పేరు	స్లీపర్ కోచ్‌లు		ఏసీ కోచ్‌లు	
	గతంలో	ప్రస్తుతం	గతంలో	ప్రస్తుతం
1. నారాయణాద్రి	14	8	8	14
2. రాయలసీమ	12	8	5	10
3. తిరుమల	11	7	6	12
4. పద్మావతి	14	10	5	10
5. షిర్డీ	12	3	8	14

ప్రమాదకరంగా తలకోన జలపాతం



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయ దర్శనార్థం అధిక సంఖ్యలో యాత్రికులు వస్తూ ఉంటారు. ఆలయ దర్శనం చేసుకున్న తర్వాత ఆలయానికి మూడు కిలోమీటర్ల దూరంలోని జలపాతంలో స్నానం చేయడానికి నడక మార్గాన నడిచి వెళుతూ ఉంటారు. నడక మార్గంలో ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా లోయలో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది ఇలా ఉండగా జలపాతంలో స్నానం చేస్తున్నప్పుడు జాగ్రత్తలు వహించకపోతే ప్రమాదవశాత్తు జారిపడి లోయలో పడి ప్రాణాలు కోల్పోక తప్పదు. గత కొన్ని నెలలుగా పదుల సంఖ్యలో యువకులు లోయలో పడిపోవడంతో ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం.. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టకపోవడం, జాగ్రత్తలు తీసుకోకపోవడం గమనార్హం. వారానికి ఒకరిద్దరు ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోకుండా నిమ్మకు నీరొత్తినట్లు ఉండటంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తలకోన జలపాతంలో స్నానం చేయడానికి వస్తున్న యాత్రికులు ప్రమాద బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధి పనుల్లో దొరవారిసత్రం ప్రథమం

ప్రజాశక్తి-దొరవారిసత్రం: ఉపాధి కూలీ పనులను 2023-24 సంవత్సరానికి గాను కూలీలకు కల్పించడంలో తిరుపతి జిల్లాలోని దొరవారిసత్రం మండలం ఏప్రిల్, మే నెలల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని ఎంపీడీవో సింగయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని ఎస్టీ కులాల వారికి ఉపాధి పనులు కల్పించడంలోనూ దొరవారిసత్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి సిబ్బందిని, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆయన అభినందించారు.

ఆటోనగర్ స్థలం పరిశీలన

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు తెలిపారు. గాంధీనగర్ ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని గురువారం గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు, గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ పరిశీలించారు .ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అన్ని మౌలిక వసతులతో కూడిన ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని.. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు. పట్టణంలో కాలుష్యం బాగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో జగనన్న లేఅవుట్, టిడ్కో గృహాల సముదాయం ఉండటంతో ఆటోనగర్‌కు అవసరమైన మానవ వనరులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆటోనగర్ ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకు సహకరించిన మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దువ్వూరు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దొరవారిసత్రం: కుప్పారెడ్డిపాలెం గ్రామ సమీపంలోని మెహెర్ అనాథ శరణాలయంలో గురువారం సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్టు బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి జన్మదిన వేడుకను దొరవారిసత్రం మండల డి.బి.ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు మండలాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి చేతుల మీదుగా కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. 90 మంది అనాథ వద్ధులకు టిఫిన్, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏకొళ్ల ఎంపీటీసీ యాగాని దొరస్వామి, డి.బి.ఆర్ యువసేన అనిల్ కుమార్, సునీల్ కుమార్, వేమురెడ్డి కొత్తపల్లి సర్పంచి నాగూరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదిరేడులో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ పుత్తూరు వారి ఆధ్వర్యంలో వడమాలపేట మండలం పాదిరేడులో నారాయణాద్రి హాస్పిటల్ వైద్యులు గురువారం ఉచిత వైద్య సేవలు అందించారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోనేటి రవిరాజు మాట్లాడుతూ వైద్య శిబిరంలో 250 మందికి గుండె సంబంధిత ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో రావిళ్ల మాధవనాయుడు, బాలకష్ణ యాదవ్, పీఆర్‌వో వెంకటకష్ణ, మనోజ్, సుకన్య, సోమశేఖర్, గణేష్, అభిలాష్ పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారులకు సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-గూడూరు టౌన్ : పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియంలో గత నెల రోజులుగా హాకీ కోచింగ్ తీసుకుంటున్న క్రీడాకారులకు కోచింగ్ పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

'ఒడిస్సా' పాపం బీజేపీదే..!

- రైల్వేల ప్రైవేటీకరణే ప్రమాదానికి కారణం
- మీడియాకు 'సంకెళ్లు' జగన్ అవివేకం
- మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఒడిస్సా రైలు ప్రమాదంలో వందల మంది పేదల ప్రాణాలను బలి తీసుకున్న పాపం కేంద్రంలోని బీజేపీదేనని మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ ఆరోపించారు. రైల్వేల నిర్వహణ కేంద్రం కాకుండా ప్రైవేటు పరం చెయ్యడంతోనే ఈ ఘోర ప్రమాదానికి కారణమైందని ఉద్ఘాటించారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఒడిస్సా ఘటన మనసుల్ని తొలిచి వేస్తుందని.. రక్తపు ముద్దలైన పేదల మతదేహాలను చూసి హదయం బరువెక్కి పోతుందని విచారం వ్యక్తం చేశారు. ఈ పాపం ముమ్మాటికి మోడీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒడిస్సా రైలు ప్రమాదంలో మతులకు, క్షతగాత్రులకు తక్షణ పరిహారం అందజేయడమే కాకుండా, ఒడిస్సా రాష్ట్రానికి, దేశానికి మోడీ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ఖాళీగా ఉన్న మూడు లక్షల పోస్టులను భర్తీ చేయకపోవడం, సిగ్నల్ వ్యవస్థలోనూ 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉండటం, చాలా చోట్ల అవుట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో తరచూ రైలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒడిస్సా ఘటనలో మతి చెందిన వారి మతదేహాలకు సాంప్రదాయ రీతిలో అంత్యక్రియలు నిర్వహించకుండా రాత్రికి రాత్రే లారీలల్లో తీసుకెళ్లి పూడ్చి పెట్టడం హేయమైన చర్యని మండిపడ్డారు. మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివద్ధి సున్నా అని, నిరుద్యోగం, ఆకలి, నిత్యావసర ధరలు పెరిగిపోయాయే తప్ప.. దేశానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే జగన్ ప్రభుత్వం మీడియాపై నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శైలజ కిరణ్‌పై సిఐడి వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. తప్పొప్పులు చూపేందుకే మీడియా ఉందని, వాటిని సరిదిద్దుకోకుండా మీడియాకే సంకెళ్ల వేయాలని చూడటం అవివేకమన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మీడియా, ప్రతిపక్షాల గొంతు నొక్కడం జగన్ తరం కాదన్నారు. సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు అమిత్‌షా కు రెండు జేబుల్లాంటోళ్లని, ఆ ఇద్దరు రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టేశారని ధ్వజమెత్తారు. కర్ణాటక ఫలితాలతో దేశంలో మోడీ ప్రభుత్వానికి ఎదురుగాలి మొదలైందని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సైతం కాంగ్రెస్ పుంజుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకుని ప్రజలకు సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రావణన్, ఎస్సీ,ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ కూలి రవి, తిరుపతి సిటీ ప్రెసిడెంట్ గోపి, యూత్ ప్రెసిడెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

11న ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: స్థానిక ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతిలో అడ్మిషన్ కోసం జూన్ 11వ తేదీన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనునట్లు కళాశాల ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని తీసుకురావాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు 11వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల లోపు పరీక్ష హాలుకు చేరుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

దొరవారిసత్రం: ఈనెల 11వ తేదీన మావిళ్లపాడు గ్రామ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశం కోసం పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సుమలత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 11వ తేదీన ఏపీ మోడల్ స్కూల్‌లో హాల్ టికెట్‌ను డౌన్ లోడ్ చేసుకొనిమయ పరీక్షకు హాజరు కావాలని కోరారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పరీక్షలుమ జరుగుతాయని పేర్కొన్నారు.

బొంద మురళీకృష్ణకు డాక్టరేట్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగపు పరిశోధక విద్యార్థి బొంద మురళీకష్ణకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ ఒక ప్రక టనలో తెలిపారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవి ద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫెసర్ పి.వినాయగమూర్తి పర్యవేక్షణలో "యూత్ అండ్ సోషల్ డెటర్మినంట్స్ ఆఫ్ హెల్త్ - ఏ స్టడీ అమాంగ్ ఎస్సీస్ ఇన్ చిత్తూర్ డిస్టిక్, ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. బొంద మురళీకష్ణ పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధనా వ్యాసాలను ప్రచురించినట్లు వివరించారు. బొంద మురళీకష్ణ కు డాక్టరేట్ అవార్డు రావడంపై ఆచార్యులు, పరిశోధకులు, వైసీపీ, తెలుగుదేశం పార్టీ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అనుబంధ విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘ నేతలు, బంధుమిత్రులు హర్ష వ్యక్తం చేశారు.

చెత్త తొలగింపు పరిశీలన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : పట్టణంలోని ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయ సమీపంలోని పలు ప్రాంతాల్లో చెత్త తొలగింపును గురువారం మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి పరిశీలించారు. ఆలయానికి ఎదురుగా ఉన్న దుకాణదారులకు చెత్త నిర్వహణపై పలు సూచనలు చేశారు. దుకాణదారులు డస్టుబిన్లు ఏర్పాటు చేసుకోకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న భవనాన్ని, ఎస్‌టీవో కార్యాలయం పాత భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

హెలికాప్టర్ జాయ్ రైడ్

ప్రజాశక్తి -తిరుపతి అర్బన్ : చంద్రగిరి, తిరుపతి అందాలను వీక్షించే విధంగా ఏరోడాన్ హెలీ చాప్టర్ సంస్థ జాయ్ రైడ్ పేరుతో హెలీకాప్టర్ పర్యటనకు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏఆర్ పోలీస్ గ్రౌండ్ వేదికగా సంస్థ నిర్వాహకులతో కలిసి మోహిత్ రెడ్డి హెలీకాప్టర్ జాయ్ రైడ్ బ్రోచర్, బుకింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తులతో పాటు చంద్రగిరి, తిరుపతి ప్రజల కోసం అందుబాటులోకి వచ్చిన హెలీకాప్టర్ జాయ్ రైడ్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అత్యవసర సేవలకు సహకారం అందించే ఏరోడాన్ హెలీ చాప్టర్ సంస్థ సరికొత్తగా హెలీకాప్టర్ పర్యటనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింన్నారు. తిరుపతి కేంద్రంగా శాశ్వత స్టేషన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. తిరుపతి ఎస్పీ కార్యాలయ మైదానం నుంచి బయలు దేరి చంద్రగిరి కోటను చుట్టి తిరిగి మైదానం చేరుకుంటుందన్నారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.6 వేలు రుసుం నిర్ధారించినట్లు వెల్లడించారు. ఒక్కో రైడ్ లో 5 మంది మాత్రమే ప్రయనించగలరని తెలియజేశారు. హెలీకాప్టర్ జాయ్ రైడ్ బుకింగ్ కోసం 9384848441ను సంప్రదించ వచ్చని సూచించారు. ఈ నాలుగు రోజులు జాయ్ రైడ్ విజయవంతమైతే తిరుపతి టు చెన్నై జాయ్ రైడ్ ఏర్పాటు ఆలోచన కూడా ఉందని పేర్కొన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ చేయండి

తిరుపతి టౌన్: జిల్లాలో ఈనెల 12న విద్యాకానుక పంపిణీకి సిద్ధంగా ఉండాలని, శనివారం లోపు అన్ని పాఠశాలలకు చేరేలా చూడాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం అమరావతి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై వర్చువల్ విధానాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక నాణ్యతను మండల పరిధిలో పరిశీలించామని, స్టాప్ పాయింట్‌నుంచి పాఠశాలలకు సకాలంలో చేరాలన్నారు. నాడు-నేడు పనులకు సంబంధించి మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటివి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాల్సి ఉంటుందన్నారు. రాగిజావ, జగనన్న గోరుముద్ద అమలు సక్రమంగా జరగాలన్నారు. 'జగనన్నకు చెబుదాం 1902' ద్వారా అందిన 1496 ఫిర్యాదుల్లో 66 శాతం పూర్తి చేశారని, మిగిలిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈ సమీక్షలో సిపిఒ అశోక్‌కుమార్, డిఎల్‌డిఒ సుశీలదేవి, ఐసిడిఎస్ పీడీ జయలక్ష్మి, డిఎంహెచ్‌ఒ శ్రీహరి పాల్గొన్నారు.

సచివాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తిరుపతి టౌన్ : సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించడంతోబాటు కార్యాలయాన్ని శుభ్రంగా వుంచుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగర పరిధిలోని 5వ డివిజన్ 1,2 సచివాలయాలను కార్పొరేటర్ పుల్లూరు అమరనాథ రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ కార్యాలయానికి పనిపై వచ్చే ప్రజలతో ఓపికగా, అర్థమయ్యేలా మాట్లాడాలని, ప్రభుత్వ పథకాల గురించి విపులంగా వివరించాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలన్నారు. శానిటేషన్ విషయంలో ఎప్పటికప్పుడు ప్రజలని చైతన్యవంతం చేయాలని, తడి పొడి చెత్తలను వేరు వేరుగా అందించేలా చూడడంతోబాటు, క్రమం తప్పకుండా యూజర్ చార్జీలు సకాలంలో వసూళ్ళు చేయాలన్నారు. యూజర్ చార్జీలు వసూలు చేసే బాధ్యతను వాలంటీర్లపై వదిలేయకుండా శానిటేషన్ సెక్రటరీ, అడ్మిన్లు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కార్పొరేటర్ అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ సెంటర్ నిర్వహణకు సచివాలయం ముందర ఒక రూము ఏర్పాటు చేయించాలని చెప్పడంతో, పరిశీలిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.రామ్మోమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఆంధ్రప్రదేశ్‌లో వివిధ శాఖల్లో గత ఐదు సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న పది వేల మందిని రెగ్యులరైజ్ చేస్తూ బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకొన్న సాహసోపేతమైన నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎస్‌సి,ఎస్‌టి, పొలిటికల్ జేఏసి ఛైర్మన్ మించల ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. పాదయాత్రలో కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా వారికి ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం సంతోషించదగిన విషయమన్నారు.

తిరుపతిలో 'నైలెట్' ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఎన్ఐఇఎల్ఐటి (నైలెట్) కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏడాదిగా ఈ విద్యాసంస్థ తిరుపతిలో నెలకొల్పేందుకు ఎంపీ గురుమూర్తి పలుమార్లు కేంద్ర మంత్రితో, మంత్రిత్వ శాఖ అధికారులతో పలుమార్లు భేటీ అయ్యారు. ఎంపీ భేటీ అనంతరం నైలెట్ ఏర్పాటుకు సుముఖత తెలుపుతూ అధ్యయన కమిటీని పంపి నైలెట్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసారు. కమిటీ నివేదిక మేరకు తిరుపతిలో నైలెట్ ఏర్పాటుకు సమ్మతి తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసారు. దేశంలో అత్యుత్తమమైన యూనివర్సిటీలలో ప్రాచుర్యం పొందిన కోర్సులను ఉమ్మడి భాగస్వామ్యంలో అందుబాటులోకి తీసుకురావడం నైలెట్ యొక్క ప్రత్యేకత. తిరుపతి ఎంపీ గురుమూర్తి ఎన్ఐఇఎల్ఐటి తిరుపతిలో నెలకొల్పడం ద్వారా ఉపయోగాల గూర్చి వివరిస్తూ రూ 6.41 కోట్లు మంజూరు కాగా మొదట విడతగా రూ 2.54 కోట్లు విడుదల చేయనున్నారని మిగిలిన మొత్తం విడతల వారీగా విడుదల చేస్తారని తెలిపారు. ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో నైలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. తైవాన్, జపాన్, చైనా, కొరియా వంటి దేశాలతో అవగాహన ఒప్పందం కలిగి ఉన్నందువలన విదేశాలలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. ఈ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసిన 3 సంవత్సరాల తరువాత నుండి సంవత్సరానికి సుమారు 1000 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చే సౌకర్యం ఉంటుందని తెలియజేసారు.

ప్రియురాలికి పెళ్లి... ప్రియుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : ప్రియురాలికి పెళ్లి జరుగుతుంటే ఆ తంతు చూడలేక, ప్రియుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లెలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.... చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లికి చెందిన చంగమ్మ, మునిరత్నం కుమారుడు మురళీమోహన్ బాబు (37) లగేజీ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఇతను అదే గ్రామానికి చెందిన ఓ యువతి (30) ప్రేమించుకున్నారు. కానీ యువతకి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో పెళ్లి చేశారు. తన ప్రియురాలికి పెళ్లి జరిగిందని విషయం తెలియగానే మురళీ మోహన్ బాబు మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కానీ కుటుంబ సభ్యులు గుండె నొప్పితో చనిపోయారని, ప్రేమ వ్యవహారం ఏమీ లేదని అంటున్నారు. పోలీసులను వివరణ అడగగా ఎలాంటి ఫిర్యాదూ అందలేదని తెలిపారు. రెడ్డివారిపల్లె యువకుడు మతి చెందడంతో విషాదఛాయలు అలముకున్నాయి.

సప్తగిరి మెడికల్ స్టోర్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన సప్తగిరి మెడికల్ స్టోర్‌ను బర్డ్ మాజీ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ ప్రారంభించారు. స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆ మెడికల్ షాప్ వద్ద ఆయన మాట్లాడుతూ ఇక్కడ అన్నిరకాల మందులు సరసమైన ధరలకు లభ్యమవుతాయన్నారు. నాణ్యమైన మందులు అందించడంలో నిర్వాహకులు రాజీ పడకుండా వినియోగదారుల మన్నలను పొందారన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ షాప్ యజమాని దామోదర్ నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకుర సంస్థలకు ఆహ్వానం

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిధిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నెలకొల్పబడిన అగ్రి ఇంక్యుబేటర్ సంస్థ వారు 6వ బ్యాచ్ ప్రారంభిస్తున్న సందర్భంగా సంబంధిత పోస్టర్‌ను వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డా.ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి డీన్ పి.జి.స్టడీస్ డా.గుత్తా రామారావు సమక్షంలో ఆవిష్కరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన ఆవిష్కరణలతో అంకుర సంస్థలను ఏర్పాటు చేసుకోదలచిన ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వ విద్యాలయ ఉప కులపతి తెలిపారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆర్.కె.వి.వై రాఫ్తార్ పథకంతో రైతుల సమస్యలకు పరిష్కారం కలిగించే దిశగా వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలను చేయగల ఔత్సాహికులు విద్యార్హతతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని సహ పరిశోధనా సంచాలకులు డా.సి. రమణ తెలిపారు. 2019 లో ప్రారంభించి ఇప్పటి వరకూ 5 బ్యాచలను విజయవంతంగా పూర్తి చేసి అందులో ఎంపిక కాబడిన 56 మంది ఔత్సాహికులకు రూ.4.00 కోట్ల గ్రాంటు మంజూరు కాగా మొదటి విడతగా రూ.1.42 కోట్లను పంపిణీ చేశామని ఇంక్యుబేటర్ ప్రధాన అధికారి డా.పి.బాల హుస్సేన్ రెడ్డి తెలిపారు.

సురుటుపల్లిలో జాతీయ రహదారిపై ధర్నా

ప్రజాశక్తి-నాగలాపురం: తమ భూములు కాపాడాలని కోరుతూ సురుటుపల్లి గ్రామస్థులు గురువారం తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. కారణి, సురుటుపల్లి, దాసుకుప్పం మీదుగా ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్డుకు భూములు కోల్పోతే నష్ట పోతామని..ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నాగలాపురం ఎస్సై హనుమంతప్ప తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి వాహనదారులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సరిచేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రైతులతో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడారు. భూములు సర్వే చేసిన అనంతరం రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

అనాథ ఆశ్రమానికి ఫ్యాన్ వితరణ



ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని అడివి కాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ అనాథ ఆశ్రమంలో గురువారం పిల్లల మధ్య ప్రజాశక్తి సీనియర్ పాత్రికేయులు, బెస్ట్ ఫ్రెండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. సీలింగ్ ఫ్యాన్‌ను ఆశ్రమానికి వితరణగా అందించారు. అనంతరం పాత్రికేయులు ఆత్మకూరు సురేష్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాల్యం నుంచే సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. ముస్లిం మైనార్టీ నేత అబ్దుల్ సయ్యద్ గపూర్, గాడ్ గ్రేస్ సొసైటీ నిర్వాహకులు కూరపాటి రవీంద్ర బాబు, సురేష్, అనంతభూమి పాత్రికేయులు కిషోర్ కుమార్, అంతిమ తీర్పు పాత్రికేయులు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

SMALL CAUSES COURT VI/ MACT AT CHENNAI
MCOP No. 1043 of 2021

Munukuru Venugopal Reddy ....Petitioner
-Vs-
B. Rajan and 5 others ......Respondents

To
Elangovan,
S/o. Dayagan,
10- 97A, Ramarao Colony,
Puttur, Tirupati, Chittoor,
Andhra Pradesh - 517501.

Take notice that you are hereby directed to appear before the above said Court, on 13.07.2023 at about 10.15 am either in person or by pleader without fail. If you fail to appear before the Honourable court in time as above said, the order will be passed against you.

A. SULOCHANA,
ADVOCATE.
155, Law Chambers
High Court, Chennai
Cell : 9994415173